దిగువ కొండపర్తి గ్రామాన్ని సందర్శించిన ఆర్డీవో కీర్తి

విశాలాంధ్ర-గంట్యాడ: గంట్యాడ మండలంలో గిరి శిఖర గ్రామమైన తాటిపూడి జలాశయమునకు అవలవన్న దిగువ కొండపర్తి గ్రామాన్ని ఆర్డీవో దాట్ల కీర్తి బుధవారం మధ్యాహ్నం సందర్శించి, గిరిజన హౌసింగ్ లబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికెట్ల జారీ సమస్యపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పర్యటించడం జరిగింది. ముఖ్యంగా సదరు లబ్ధిదారులకు కేటాయించిన స్థలము తాటిపూడి ఇరిగేషన్ ప్రాజెక్టునకు చెందిన స్థలమ లేక రెవెన్యూ స్థలమా అన్న విషయం పై ఆర్డీవో పరిశీలించారు. పై కార్యక్రమంలో హౌసింగ్ జిల్లా పిడి పూర్ణి నాయుడు, డి రాజగోపాల్, మండల తాసిల్దార్ నీలకంఠేశ్వర్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రసాద్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నేటినుంచి వికలాంగ పింఛన్ల పునఃపరిశీలన

కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం: వికలాంగుల పింఛన్ల పునఃపరిశీలన ప్రక్రియను గురువారం నుంచీ జిల్లాలో ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చెప్పారు. ఈ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లతో తమ ఛాంబర్‌నుంచి గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం 36,974 వికలాంగ పింఛన్లు ఉన్నాయని, వీటన్నిటినీ పునఃపరిశీలించేందుకు షెడ్యూల్‌ను ఖరారు చేయడం జరిగిందని చెప్పారు. పింఛన్ పొందుతున్న వికలాంగులు తమకు కేటాయించిన తేదీలో, ఆయా ఆసుపత్రులకు వెళ్లి పరిశీలన పూర్తి చేసుకోవాలని సూచించారు. దీనికోసం జిల్లాలోని ఐదు ఆసుపత్రుల్లో మొత్తం 13 ప్రత్యేక వైద్య బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శారీక వికలాంగులకోసం ఏరియా ఆసుపత్రులు గజపతినగరం, చీపురుపల్లి, రాజాం, ఎస్.కోటతోపాటు విజయనగరం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జిజిహెచ్)లో పరిశీలనా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంధులకోసం రాజాం, జిజిహెచ్, మూగ, చెవిటి వారి కోసం జిజిహెచ్, ఘోషా ఆసుపత్రిలో, మానసిక వికలాంగులకోసం కూడా విజయనగరం జిజిహెచ్‌లో కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. సచివాలయ సిబ్బంది ద్వారా అందిన నోటీసుల్లో ఇచ్చిన తేదీ, సమయానికి మాత్రమే వీరు ఈ కేంద్రాలకు హాజరు కావాలని సూచించారు. పింఛన్లను రద్దు చేస్తారని అర్హులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కేవలం పునఃపరిశీలన మాత్రమే జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, జెడ్‌పి సిఈఓ బివి సత్యనారాయణ, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఎస్.జీవనరాణి, డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజ్యలక్ష్మి తదితరులు జిల్లా కేంద్రం నుంచి పాల్గొన్నారు.

ఆర్టీసి నిర్లక్ష్యం... విద్యార్థులకు ప్రాణసంకటం

విశాలాంధ్ర -జామి: ఎస్‌కోట ఆర్‌టిసి డిపో యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా అటు విద్యార్థులు, ఇటు ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎస్‌కోటనుంచి జామి మీదుగా విజయనగరం వెళ్ళేందుకు రెండు అద్దె బస్సులు, రెండు డిపో బస్సులు నడపాల్సి ఉండగా కేవలం అద్దె బస్సులతోనే కాలయాపన చేస్తున్నారని ప్రయాణీకులు ఆరోపిస్తున్నారు. డిపో మేనేజర్ తీసుకుంటున్న ఈ చర్యల వలన విజయనగరం ఉదయం పూట వెళ్లే విద్యార్థులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణంచాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. ఫుట్ బోర్డ్‌పై అత్యంత ప్రమాదకరంగా బస్సుకు వేలాడు తున్నారు. డ్రైవర్లు మాత్రం భయాందోళనతో బస్సును నడుపుతున్నారు. జామి, తదితర ప్రాంతాలనుంచి వందలాదిమంది విద్యార్థులు నిత్యం విజయనగరం చదువుకోవడానికి, మరికొందరు ఉద్యోగాలకు వెళుతుంటారు. గతంలో ఎస్‌కోట డిపో నుంచి రెండు బస్సులతో పాటు బిడి బస్సు కూడా వస్తుండేది. ప్రస్తుతం వాటిని ఆపివేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఎస్‌కోట డిపో మేనేజర్ ఈవిషయాన్ని గుర్తించి వెంటనే ప్రత్యామ్నాయంగా విద్యార్థుల రవాణా సమయంలో అదనపు బస్సును కొనసాగించాలని స్థానికులు కోరుతున్నారు.

జిల్లా పోలీసు కార్యాలయ ఆధునీకరణకు చర్యలు చేపడతాం

రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : రాష్ట్ర హోం శాఖామంత్రి వంగలపూడి అనిత జిల్లా పోలీసు కార్యాలయాన్ని జనవరి 21న సందర్శించి, పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, హోం మంత్రి అనితకు పుష్ప గుచ్ఛంను అందించి, స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర హోంశాఖామాత్యులు శ్ వంగలపూడి అనిత మాట్లాడుతూ - జిల్లా పోలీసు , ఆర్మ్ రిజర్వు కార్యాలయాల అభివృద్ధి మరియు ఆధునీకరణకు అవసరమైన నిధులను మంజూరు చేస్తామని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలను పంపాలని జిల్లా ఎస్పీని కోరారు. పోలీసు కార్యాలయంలోని ప్రతీ సీటును సందర్శించి, మినిస్టీరియల్ సిబ్బంది నిర్వర్తించే విధులు, వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా ప్రతీ రోజూ ఉదయం 4గంటలకే విధులకు హాజరవుతున్నారని, కష్టపడుతున్నారని, రేపటితో నియామక ప్రక్రియ ముగుస్తున్నట్లుగా రాష్ట్ర హోంమంత్రికి జిల్లా ఎస్పీ తెలిపారు. అనంతరం, రాష్ట్ర హోంశాఖామాత్యులు జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంను, ఆర్మ్ డ్ రిజర్వు కార్యాలయాన్ని సందర్శించారు. పోలీసు నియామకప్రక్రియ ఏవిధంగా జరుగుతున్నది జిల్లా ఎస్పీని అడిగి తెలుసుకున్నారు. నియామక ప్రక్రియ పూర్తయితే రాష్ట్ర వ్యాప్తంగా పోలీసుశాఖ బలోపేతం అవుతుందన్నారు. ఇటీవల రామభద్రపురం పోలీసు స్టేషనులో ఆరు మాసాల పసికందు పై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడికి కేసు నమోదైన ఐదు మాసాల వ్యవధిలోనే 25 సం.లు జైలుశిక్ష విధించే విధంగా ప్రాసిక్యూషను పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టినందుకుగాను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ను రాష్ట్ర మంత్రివర్యులు వంగలపూడి అనిత ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో గంజాయి నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. ఛార్జ్ షీట్స్ ను నిర్దిష్ట సమయంలోగా న్యాయ స్థానాల్లో దాఖలు చేయాలని, కేసుల వివరాలు, దర్యాప్తు అంశాలను ఎప్పటికప్పుడు సి సి టి ఎన్ ఎస్ లో సకాలంలో నేర నియంత్రణలో సాంకేతికతను, సిసి కెమెరాలను, డ్రోన్స్ వినియోగించాలన్నారు. నేర నియంత్రణలో సిసి కెమెరాలు, డ్రోన్స్ ఎంతగానో ఉపయోగ పడుతున్నాయని, సిసి కెమెరాల ఏర్పాటుకు ఎక్కువ ప్రాధాన్యత కల్పించాలని, ముఖ్య కూడళ్ళు, ప్రాంతాలు, రద్దీ ప్రదేశాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీని ఆదేశించారు. ఒక డ్రోన్ 20 మంది పోలీసులు చేసే పని చేసే అవకాశం ఉందని, ప్రతీ పోలీసు డ్రోన్ ఆపరేట్ చేసే విధంగా శిక్షణ పొందాలన్నారు. జిల్లాలో ప్రతీ పోలీసు స్టేషనుకు డ్రోన్ అవస్యకత ఉందని, త్వరలో 30 డ్రోన్స్ ను అందించేందుకు కృషి చేస్తానని జిల్లా ఎస్పీకి రాష్ట్ర మంత్రివర్యులు స్పష్టమైన హామీ నిచ్చారు. డ్రోన్స్ ను వినియోగించేందుకు అవసరమైన శిక్షణను త్వరితగతిన పూర్తి చేయాలని, డ్రోన్ శిక్షణలో మహిళా పోలీసు కానిస్టేబుళ్ళకు ఎక్కువగా ప్రాధాన్యత కల్పించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ను రాష్ట్రహోంశాఖామాత్యులు అనిత ఆదేశించారు. రాష్ట్ర హోం శాఖామాత్యుల వెంట రాష్ట్ర మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్, పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పల నాయుడు, విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అతిథి గజపతిరాజు, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఒఎస్డీ అనిల్ పులిపాటి, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు, ఇతర ప్రజా ప్రతినిధులు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సింగరాయిలో జోరందుకున్న పల్లె పండుగ

చురుగ్గా సాగుతున్న సిసి రోడ్డు పనులు

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని సింగరాయి గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమం జోరందుకుంది. ఇందులో భాగంగా సిసి రోడ్డు పనులు చురుగ్గా సాగుతున్నాయి. గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు నిరుజోగి అమ్మ తల్లి నాయుడు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన ఈ సిసి రోడ్డు పనులు గ్రామంలోని గేదెల శివ ఇంటి నుండి రాతి పడుకు వరకు సుమారు రూ.5 లక్షల రూపాయలు, అలాగే ఆర్ అండ్ బి రోడ్డు నుండి గేదెల సన్నిబాబు కల్లం వరకు రూ.3 లక్షలు,ఆర్ అండ్ బి రోడ్డు నుండి గేదెల అవతారం కల్లం వరకు సుమారు రూ. 2లక్షల రూపాయలతో పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా సిసి రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి.ఈ పనులను సంబంధిత అధికారుల పర్యవేక్షణలో సాగుతున్నాయి. ఈ మేరకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఉత్తరావల్లి, గాదెల మర్రివలసలో పశు వైద్య శిబిరాలు

విశాలాంధ్ర -మెంటకముదిదాం: మండలంలో బుధవారం ఉత్తరావల్లి మరియు మర్రివలస గ్రామాలల్లో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించమని మండల పశు వైద్యధికారిణి డాక్టర్ సిహెచ్. హైమావతి తెలిపారు.ఈ పశు ఆరోగ్య శిబిరాల్లో ఉత్తరావల్లి, గేదెల మర్రివలస గ్రామాల్లో కల్పి 1568 పశువులు, దూడలకు గాను నట్టల మందులు పట్టడం జరిగింది,883 సన్న జీవాలకు నట్టల మందులు పట్టారు. 9 పశువులకు గాను ఎద ఇంజెక్షన్ చేయటం జరిగింది,28 పశువులకు గాను చూడి పరీక్షలు నిర్వహించటం జరిగింది,60 పశువులకు గాను ఎదకు రాని, చూలు కట్టని మరియు గర్భకోశ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి తగు వైద్యం అందించటం జరిగింది,600 సన్నజీవాలకు గాను షీప్ పాక్స్ మరియు గోట్ పాక్స్ టీకాలు వేయటం జరిగింది. 800 కోళ్లకు ఫోవల్ పాక్స్ టీకాలు వేశామని మరియు పశుపోషకులకు పశు పోషణలో శాస్త్రీయ యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించమని మండల పశు వైద్యధికారిణి డాక్టర్ సిహెచ్ హైమావతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రైతులు మండల పశు వైద్య సిబ్బంది అందరూ పాల్గున్నారు.

గజపతినగరంలో 'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర-గజపతినగరం: మండలంలోని తుమ్మికాపల్లి. లోగిన గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం జరిగింది. ఇందులో భాగంగా మండల వ్యవసాయ అధికారి సిహెచ్ ధనలక్ష్మి మాట్లాడుతూ మొక్కజొన్నలో ఎరువులు యాజ నాన్యం కోసం మరియు పురుగులు తెగుళ్ల యాజమాన్యం కోసం తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా మొక్కజొన్నలో వచ్చే దాతు లాపాలు బాష్వరం జింక్ పటాస్ లోపాలు తెలియజేశారు. రైతు ఎన్‌పిఎస్ఎస్ యాప్ ని ఇన్స్టాల్ చేసుకోవడం వల్ల రైతుకి అసలు పంటకి ఏ పురుగు తెగులు లేదా సూక్ష్మ ధాతు లాభం అనేది తెలుస్తుంది దాని వలన అనవసరమైన మందులు కొట్టాల్సిన అవసరం రాదని రైతులకి తెలియజేశారు. అపరాలు పంటలు పెసర. మినిమం పంట లో పూత దశ లో ఎన్‌బిపి-కె 19-19-19 ని స్ప్రే చేసుకోవడం వల్ల దిగుబడి పెరుగుతుందని తెలపడం జరిగింది.

క్యాట్ పరీక్షల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర -విజయనగరం టౌన్ : నిరంతరపోటీ పరీక్షలతో విద్యార్థులను ముందంజలో నిలబెట్టే శ్రీ చైతన్య స్థానిక రింగ్ రోడ్డు లో ఉన్న శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు క్యాట్ (నాలెడ్జిఎసెస్మెంట్ టెస్ట్)లో తమ ప్రతిభా పాటవాలను మరొకసారి నిరూపించుకొని సంస్థ కీర్తిని పెంచుతూ 32 వేలకు పైగా నగదును, మెడల్స్ , ప్రశంసాపత్రాలను సాధించారని పాఠశాల ప్రాంతీయ పర్యవేక్షకులు వి.శ్రీనివాసరావు విద్యార్థులకు అభినందనలను తెలియజేస్తూ క్యాట్ పరీక్ష వివరాలు. తెలియజేశారు 2000 నగదుంమెడల్‌ంమెరిట్ సర్టిఫికెట్స్ అందుకున్న వారు 3,1000 నగదు మెడల్ మెరిట్ సర్టిఫికెట్స్ అందుకున్న వారు 29, మెరిట్ సర్టిఫికెట్స్ వచ్చినవారు 75మంది, మెడల్ మెరిట్ సర్టిఫికేట్ పొందినవారు 129 మంది విద్యార్థులు. ఈ సందర్భంగా మరిన్ని వివరాలను తెలియజేస్తూ పాఠ శాల ప్రిన్సిపాల్ డాక్టర్. శ్రీధర్ బాబు క్యాట్ పరీక్షలో మొత్తం 32 వేల రూపాయలు నగదును విద్యార్థులు గెల్చుకోవటం జరిగిందని ఎసెస్మెంటెస్ట్ లో 32 వేల రూపాయలు, 236మంది విద్యార్థులకు మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్స్ సాధించారని తెలియజేశారు. ఆ విద్యార్థులకు తమ అభినందనలను ఆశీస్సులను అందజేశారు. అదే విధంగా క్యాట్ పరీక్షల్లో విజయాన్ని సాధించిన విద్యార్థులను శిక్షణ ఇచ్చిన మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ ఉపాధ్యాయ వర్గాన్ని అభినందించారు. పాఠశాల వైస్. ప్రిన్సిపల్ ఎం. విక్రమ్. డీన్లు సూర్యచంద్ర, కే సత్యనారాయణ, చిన్నంనాయుడు, హరికృష్ణ లు విద్యార్థులకు అభినందనలను తెలియజేసి, ఈ విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.

కొత్తవలస మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు పై ఎమ్మెల్యే కోళ్ళతో విద్యాశాఖ భేటీ

విశాలాంధ్ర-లక్కవరపుకోట: కొత్తవలసలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు సాధ్యాసాధ్యాలప విద్యాశాఖ కమిటీ సభ్యులు ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తో బుధవారం మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో విద్యాశాఖ కమిటీ సభ్యులు భేటీ అయి చర్చించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కేశవరావు, కృష్ణాజి మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల హామీలో భాగంగా కొత్తవలస మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు కొరకు గత సంవత్సరం జూలై నెలలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వళ్లడం జరిగిందని అనంతరం నవంబర్ నెలలో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాలలో కూడా ప్రస్తావించడం జరిగిందని అందులో భాగంగా సీ. ఎం. ఓ ఆఫీసు నుంచి వచ్చి ఆదేశల మేరకు కమిషనర్ ఆఫ్ కాలేజీ యే ట్ ఎడ్యుకేషన్ వారు చీపురుపల్లి, ఎస్ కోట డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కమిటీలో వేస్తూ కొత్తవలస ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థాపన అకడమిక్ కోర్సులు ఇతర సాధ్య సాధ్యం పై పరిశీలించాలని కమిటీని కోరడం జరిగిందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ సంప్రదించడం ద్వారా కళాశాల డిమాండ్ ను విశ్లేషించి వారం రోజుల్లో స్థానిక అంశాలను పరిశీలించిన తర్వాత నిర్దిష్ట వ్యాఖ్యలతో పాటు నిర్దిష్ట ప్రొఫార్మల్ల వారి నివేదికను తదుపరిచార్యులు తీసుకోవడానికి వీలుగా సమర్పించాలని అభ్యర్థించడం జరిగింది అందులో భాగంగా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారితో నూతన 2025-26 నూతన అకాడమిక్ క్యాలెండర్ నుంచి డిగ్రీ తరగతులను కొత్తవలస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తూ జూనియర్ కళాశాలలో మిగిలిన 5 ఎకరాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు పట్ల సాధ్య సాధ్యం చర్చించడం జరిగిందని తెలిపారు . రంగాపురం, కాసాపేట గ్రామాలలో ఇంటింటి కొళాయి పనులకు శంకుస్థాపన బుధవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా కార్యక్రమం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు కాసాపేట గ్రామంలో జలజీవన్ మిషన్ కింద 34.10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న పదివేల లీటర్ల నీటి సామర్థ్యం గల ఇంటింటి కొళాయి నిర్మాణాలకు శంకుస్థాపన చేయడం జరిగిందని, రంగాపురం లో 22 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఇంటింటి కొళయి నిర్మాణాల కొరకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు 2024 ఎన్నికల్లో ఎంతో ద్రోడనిశ్చయంతో ప్రజలందరూ కూటమి ప్రభుత్వాన్ని నమ్మకం అభిమానంతో గెలిపించా రాణ, పారదర్శకత్వంలో గ్రామ ప్రజలందరూ నాకు మంచి మెజార్టీ ఇవ్వడం జరిగిందని అన్నారు 180 ఏళ్లలో ప్రతి ఇంటికి త్రాగునీరు అందించాలని రక్షిత మంచినీటి సరఫరా సహాయ ఇంజనీరు సన్యాసిరావుని ఆదేశించారు నియోజకవర్గం జరుగుతాయి అన్నారు కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చొక్కాకుల మల్లు నాయుడు, మాజీ జడ్పిటిసి సభ్యులు కరెంట్ లో ఈశ్వరరావు , పార్టీ గ్రామ నాయకుడు పిల్లల ఎన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వివాహిత అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి పట్టణంలోని రామాంజనేయ కాలనీలో నివాసం ఉంటున్న వివాహిత వద్దాది తులసి 43 అనుమానాస్పదంగా మృతి చెందినట్లు చీపురుపల్లి హెడ్ కానిస్టేబుల్ రమణ తెలిపారు. బుధవారం చీపురుపల్లి పట్టణం రామాంజనేయ కాలనీలో నివాసం ఉంటున్న రామ్‌సింగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టంనకు పంపించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెట్ కానిస్టేబుల్ రమణ తెలిపారు. తన భార్య ఇంటిలో ఫ్యానుకు ఉరి వేసుకుని చనిపోయినట్లు రామ్ సింగు ఫిర్యాదు చేశారని కానిస్టేబుల్ తెలిపారు. రామ్ సింగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా వద్దాది తులసి ఇంటిలో ఫ్యానుకు ఉరి వేసుకుని వేలాడుతున్నట్లుమృతదేహం ఉందని ఆయన తెలిపారు... మృతదేహాన్ని పోస్టుమార్టం జరిపించి పోస్టుమార్టం నివేదిక ఆధారంగా కేసు నమోదు కాపాడుతుందని ఆయన తెలిపారు.. స్థానికుల కథనం ప్రకారం భార్యాభర్తల మధ్య వేరే కారణాలతో గత కొంతకాలంగా వివాదాల నదుస్తున్నట్లు వద్దాది తులసి మరణమునకు భార్యాభర్తల మధ్య నెలకొన్న మనస్పర్థలు వివాదాలే కారణం అంటూ పలువురు వ్యాఖ్యలు ఇస్తున్నారు.

సాయిరాం డయాగ్నస్టిక్ సెంటర్ ను ప్రారంభించిన బేబీ నాయన

విశాలాంధ్ర- రామభద్ర పురం: మండల కేంద్రంలో జాతీయ రహదారి పక్కన మూడద్దల షాపింగ్ కాంప్లెక్స్ లో బుధవారం బొబ్బిలి శాసనసభ్యులు బేబీ నాయన నూతనంగా ఏర్పాటు చేసిన త్రినేత్ర సాయిరాం దయాగ్నస్టిక్ సెంటర్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ దయాగ్నస్టిక్ సెంటర్లో ఆధునిక సదుపాయాలు కలిగి ఉన్నాయని స్థానికులు అందరూ ఈ లేబను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి బుడా చైర్మన్ తెంటు లక్ష్మీ నయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ, పలువురు సర్పంచులు ఎంపీటీసీలు, తెలుగు తమ్ముళ్ళు, తదితరులు పాల్గొన్నారు.

నిర్మించకపోతే ఇళ్ల పట్టాలు రద్దు చేస్తాం

విశాలాంధ్ర -రామభద్రపురం : గత ప్రభుత్వంలో ఎస్ చింతలవలస లే అవుట్ లో ఇల్లు స్థలాలు పొందిన లబ్ధిదారులు ఈ నెలాఖరులోగా నిర్మాణాలు చేపట్టకపోతే ఆ పట్టాలను రద్దు చేయవలసి వస్తుందని తాసిల్దార్ సూచనలని అన్నారు. బుధవారము చింతలవలస లేఔట్ ను ఆమె పరిశీలించారు. ఇంకా 71 మంది లబ్ధిదారులు ఇల్లు ఎటువంటి ఇల్లు నిర్మాణం చేపట్టలేదని అన్నారు. వారందరూ తక్షణమే నిర్మాణాలు చేపట్టాలని కోరారు. లేదంటే అర్హులైన ఇల్లు లేని నిరుపేదలకు ఆ స్థలాలను ఇవ్వవలసి వస్తుందని అన్నారు. ఈనెలాఖరులోగా కచ్చితంగా లబ్ధిదారులందరూ నిర్మాణాలు జరపాలని అన్నారు.

వికలాంగుల పింఛన్లను తొలగిస్తే ఊరుకోం

జెడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయనగరం: వికలాంగుల పింఛన్ల పునఃపరిశీలన పేరుతో పింఛన్లను తొలగిస్తే ఊరుకోబోమని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్,జిల్లా వైకాపాఅధ్యక్షులు, భీమిలిఅసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు మజ్జి శ్రీనివాస రావు అన్నారు. సామాజికపింఛన్లను తగ్గించే కార్యక్రమంలో భాగంగానే ప్రభుత్వం ఈ పునః పరిశీలన కార్యక్రమానికి తెరలేపిందని ఆయన బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో విమర్శించారు. మంచానికే పరిమితమై కదల్లేని స్థితిలో ఉన్న వికలాంగుల పింఛన్లను ఇటీవలే ఇంటింటికీ వెళ్లి పునఃపరిశీలన చేయడంతో, ఏళ్ల తరబడి పింఛన్ పొందుతున్న కదల్లేని స్థితిలో దయనీయ పరిస్థితిలో ఉన్న అటువంటి పింఛన్‌దారులంతా ఇప్పుడు తమ పింఛన్ ఉంటుందో, ఊడుతుందో తెలియక ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. ఇప్పుడు రూ.6వేలు పింఛన్ పొందుతున్న వికలాంగుల పింఛన్లను గురువారం నుంచీ జిల్లా వ్యాప్తంగా ప్రారంభించడానికి అధికారులు నిర్ణయించడంతో, వీరిలో కూడా ఆందోళన మొదలయ్యిందని చెప్పారు. అధికారులు కూటమి నేతల సిఫార్సులను పరిగణనలోకి తీసుకుని పింఛన్లను తొలగిస్తే తగిన విదంగా పోరాడుతామని హెచ్చరించారు.

నాటు సారా స్థావరంపై దాడి

600 లీటర్ల సారా పులగం ధ్వంసం

ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ ఎస్సై నరసింహరాజు

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని కె.ఆర్.పేట పంచాయతీ శివారు అంకా జోష్యుల పాలెం సమీపంలో గల మామిడి తోటల్లో నాటు సార స్థావరాలపై దాడి చేసి 600 లీటర్ల నాటు సారా పులగం ధ్వంసం చేయడం జరిగిందని కొత్తవలస ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ ఎస్సై వి. నరసింహరాజు తెలిపారు. నాటుసార తయారుచేసిన అమ్మిన కఠిన చర్యలు తీసుకోవడంజరుగుతుందన్నారు.అలాగే నాటు సారా స్థావరాలు ఎక్కడైనా ఉన్నచో మాకు సమాచారం అందించాలని అలాంటి వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.ఈ దాడిలో సిబ్బంది, హెచ్.సి.లు.బి.రాముడు,టీపీవీఎస్ ప్రసాద్,వి. వీర్రాజు, కానిస్టేబుల్ బి.ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

రెండు లారీలు ఢీకొన్న ఘటనలో భారీగా స్థంభించిన ట్రాఫిక్

విశాలాంధ్ర -బొబ్బిలి : మండలం గొర్ల సీతారాం పురం వద్ద బుధవారం తెల్లవారుజామున సుమారు నాలుగు గంటల సమయంలో ఎదురెదురుగా రెండు లారీలు ఢీకొనడంతో భారీగా ట్రాఫిక్ స్థంభించి పోయింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రమాద సంఘటనలో ఇరువాహనాలకు చెందిన డ్రైవర్లకు ఎటువంటి ప్రాణ నష్టం సంభవించలేదు. ఇరువాహనాలకు చెందిన క్లీనర్లకు స్వల్ప గాయాలు అయినవి. ప్రమాద సంఘటనపై పట్టణ సీఐ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని భారీగా నిలిచిన ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు.

మార్చి 31 లోగా పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

అసిస్టెంట్ సిటీ ప్లానర్లు రమణమూర్తి

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : పెండింగ్ లో ఉన్న లే అవుట్, భవన క్రమబద్ధీకరణ దరఖాస్తుల సమస్యలను మార్చి 31వ తేదీ కన్నా ముందుగానే పరిష్కరించాలని సిబ్బందికి అసిస్టెంట్ సిటీ ప్లానర్లు రమణ మూర్తి, హరిబాబు ఆదేశించారు. ఈ మేరకు బుదవారం విజయనగరం నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాలతో సచివాలయ ప్రణాళికా కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. ఇప్పటివరకు లేఅవుట్ క్రమబద్ధీకరణ కోసం 607 దరఖాస్తులు రాగా, వాటిలో 462 దరఖాస్తులకు అనుమతి లభించిందన్నారు. ఇంకా 145 పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. వీటిని తక్షణమే పరిష్కరించేందుకు దరఖాస్తుదారులను, లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ తోను సంప్రదింపులు జరిపి పరిష్కారం దిశగా కృషి చేయాలన్నారు. అలాగే భవన క్రమబద్ధీకరణ పథకం కింద 55 దరఖాస్తుల రాగా, 32 పెండింగ్లో ఉన్నాయని, 19 దరఖాస్తులను తిరస్కరించినట్లు చెప్పారు. 4 ధరఖాస్తులు మాత్రం మంజూరైనట్లు వెల్లడించారు. పెండింగ్లో ఉన్న 32 దరఖాస్తుదారులను సంప్రదించి త్వరితిగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. వాస్తవానికి మార్చి 31వ తేదీ వరకు ఈ పథకం కింద అన్ని దరఖాస్తులు పరిష్కరించేందుకు గడువు ఉన్నప్పటికీ అంతకన్నా ముందుగానే అవి పరిష్కారం కావాలని అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన సదవకాశాన్ని దరఖాస్తుదారులు వినియోగించుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో టీపిఓ అప్పలరాజు, టిపిఎస్ అనిత తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్స్ పిఈటి పరీక్షల్లో పాల్గొన్న అభ్యర్థి చికిత్స పొందుతూ మృతి

ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర విజయనగరం టౌన్ : స్టైపెండరీ పోలీసు కానిస్టేబులు ఉద్యోగ నియామకాలకు పోలీసు పరేడ్ గ్రౌండులో జనవరి 21న చేపట్టిన పి.ఈ.టి. పరీక్షల్లో పాల్గొన్న అభ్యర్థి, అస్వస్థతకు గురై, అపస్మారక స్థితికి చేరుకొని, విశాఖపట్నం మెడికవర్ ఆసుపత్రిలోచికిత్స పొందుతూ మరణించినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.దత్తిరాజేరు మండలం కోమటిపల్లి గ్రామానికి చెందిన బౌడుపల్లి రవి కుమార్ (22) జనవరి 21న పోలీసు పరేడ్ గ్రౌండులో నిర్వహించిన పి.ఈ.టి. పరీక్షలకు హాజరయ్యారన్నారు. పి.ఈ.టి. పరీక్షల్లో ప్రాథమిక అర్హత పరీక్ష అయిన 1600 మీటర్ల పరుగులో పాల్గొని, అస్వస్థతకు గురై, అపస్మారక స్థితికి చేరుకున్నారన్నారు. వెంటనే, వైద్య సిబ్బంది, పోలీసు సిబ్బంది స్పందించి, ప్రాథమిక చికిత్సను అందించారన్నారు. అదనపు ఎస్పీ పి.సౌమ్యలత అభ్యర్థి ఆరోగ్య పరిస్థితిని గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్యం కోసం 108లో మహారాజా సర్వజన ఆసుపత్రికి తరలించి, వైద్యం అందించారన్నారు. అయినప్పటికీ, అభ్యర్థి ఆరోగ్యం మెరుగు కాకపోవడంతో అతని కుటుంబ సభ్యుల సమక్షంలో పట్టణంలోని తిరుమల మెడికవర్ ఆసుపత్రికి తరలించి, వైద్యం అందించారన్నారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తిరుమల మెడికవర్ ఆసుపత్రిని సందర్శించి, చికిత్స పొందుతున్న బౌడుపల్లి రవి కుమార్‌ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులతో మాట్లాడి, వైద్యుల సూచనలతో విశాఖపట్నంలోని మెడికవర్ ఆసుపత్రికి మెరుగైన చికిత్స కోసం తరలించామన్నారు. అంతేకాకుండా, వారి కుటుంబ సభ్యులకు అండగా ఉండి, సహాయ పడేందుకు వన్ టౌన్ ఎస్ఐ నరేష్, పోలీసు సిబ్బందిని కూడా పంపాలని వన్‌టౌన్ సిఐను జిల్లా ఎస్పీ ఆదేశించారు. రవి కుమార్ విశాఖలోని మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ జనవరి 22న తెల్లవారు జామున 3గంటల సమయంలో మరణించినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

కొట్లాట కేసులి నలుగురిపై కేసు నమోదు

విశాలాంధ్ర-బాడంగి: మండలం డొంకిన వలస ఎత్తికాన సమీపంలో ఉన్న పాన్ షాప్ వద్ద జరిగిన కొట్లాట కేసులో నలుగురుపై బుధవారం కేసు నమోదు చేసామని ఎస్సై తారకేశ్వరరావు తెలిపారు. బాధితుడు వద్దు మధుఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు. వద్దు మధు సురేష్ లపై కర్రలతో దాడి చేసిన అవు ప్రసాద్, నరసింగరావు సారిక మోహన్ , దేవర గణేశులు దాడి చేశారని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామన్నారు. గాయాలు అయినా సురేష్ విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, మధు బాడంగి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని ఆయన తెలిపారు.

సిఎం సహాయనిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే బేబీనాయన

విశాలాంధ్ర -బొబ్బిలి: బొబ్బిలి మండలం, గొంగాడవలస గ్రామానికి చెందిన గొంగాడ అప్పారావు అనారోగ్యానికి గురైన విషయం ఎమ్మెల్యే దృష్టికి రావడంతో సీఎం సహాయనిధి నుంచి రూ25 వేల రూపాయలు ల ఆర్థిక సహాయం అందేలా కృషి చేసి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆ చెక్కు ను ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) అందజేశారు.

లొట్లపల్లిలో పశువైద్య శిబిరంకు మంచి స్పందన

విశాలాంధ్ర-జామి: మండలంలోని లొట్లపల్లి గ్రామంలో బుధవారం పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. అలమండ పశువైద్యాధికారి డా. ఎస్.నరేష్‌కుమార్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని ఎంపిపి సబ్బవరపు అరుణ ప్రారంభించారు. ఈశిబిరంలో 12 దూడలకు, 32 పెద్ద పశువులకు, 30 మేకలకు, నట్టలనివారణ మందులు ఇవ్వడం జరిగింది. అలాగే ఎదకు రాని 15పశువులకు చికిత్సలు, 7 పశువులకు చూడి తనిఖీలు నిర్వహించారు. ఒక పశువులకు కృత్రిమ గర్భధారణ, 15 పశువులకు సాదారణ చికిత్సను, 200కోళ్ళుకు టీకాలు వేయడం జరిగింది ఈశిబిరంలో 35మంది రైతులు హాజరయ్యారు. ఈకార్యక్రమానికి స్థానిక సర్పంచ్ ప్రతినిధి జె.సూరిదేముడుతోపాటు మండల వైసీపీ ఎస్సీసెల్ అధ్యక్షుడు సబ్బవరపు వాసు తదితరులు

నెలాఖరుకు పాఠశాలల పునర్ వ్యవస్థీకరణ

విద్యాశాఖ వర్క్‌షాప్‌లో కలెక్టర్ బిఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర విజయనగరం టౌన్ : విద్యార్ధులకు, ఉపాధ్యాయులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, అందరికీ ఆమోదయోగ్యమైన పద్ధతిలో ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పాఠశాలల పునర్ వ్యవస్థీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. జీవో 117 ఉపసంహరణ- పాఠశాలల పునర్‌వ్యవస్థీకరణ ప్రక్రియపై ఎంఈఓలకు, పాఠశాలల క్లష్టర్ హెడ్ మాష్టర్లకు కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం విద్యాశాఖ ఆద్వర్యంలో వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ, పునర్‌వ్యవస్థీకరణ కారణంగా ఏ ఒక్క విద్యార్థీ నష్టపోకూడదని స్పష్టం చేశారు. విద్యార్ధులు పాఠశాలకు చేసే రాకపోకలు, సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. విద్యార్ధుల భవిష్యత్తుపై ప్రభావం చూపించే ఈ కార్యక్రమం ఎంతో కీలకమైనదిగా పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు కూడా ఎటువంటి నష్టం జరగకూడదని, అందుబాటులో ఉన్న భవనాలు, ఇతర మౌలిక వసతులు వృధా కాకుండా వాటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొనే విధంగా పునర్ వ్యవస్థీకరణను నిర్వహించాలని ఆదేశించారు. ఒకవేళ ఉపాధ్యాయులను మిగులు చూపినా, వారిని ఇతర జిల్లాలకు పంపించేది లేదని, వారి సేవలను ఇక్కడే వినియోగించుకోవడం జరుగుతుందని చెప్పారు. ప్రీ ప్రైమరీ స్కూల్క్ విషయంలో ఐసిడిఎస్ సిబ్బందితో కూడా చర్చించాలన్నారు. ఎక్కడా పొరపాట్లు జరగకుండా, ఈ నెల 25 నాటికి అత్యంత ఖచ్చితమైన జాబితాను సిద్దం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లా విద్యాశాఖాధికారి యు.మాణిక్యం నాయుడు మాట్లాడుతూ, జిల్లాలోని పాఠశాలల వివరాలు, ప్రభుత్వ ఆదేశాలను వివరించారు. జిల్లాలో 232 ఉన్నత పాఠశాలలు, 1317 ప్రాథమిక పాఠశాలలు, 168 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. వీటిలో సుమారు 1,05,547 మంది విద్యార్ధులు ఉన్నారని చెప్పారు. వీరిలో 61,443 మంది ఉన్నత పాఠశాలల్లో, 31,375 మంది ప్రాథ మిక పాఠశాలల్లో, 12,529 మంది ప్రాథమికోన్నత పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్నట్లు తెలిపారు. ఉన్నత పాఠశాలల్లో 3365 మంది, ప్రాథమిక పాఠశాలల్లో 3317 మంది, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 952 మంది ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తున్నారని చెప్పారు. ఏకోపాధ్యాయ పాఠశాలలు 303, ఇద్దరు ఉపాధ్యాయులతో నడుస్తున్నవి 221 పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం ఉన్న 162 క్లష్టర్లను ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా 131 క్లష్టర్లుగా మార్చడం జరుగుతుందని డిఈఓ వివరించారు. ఈ వర్క్‌షాపులో విద్యాశాఖ ఎడి గౌరీశంకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సపక్త్రా పోటీలలో కేజీబీవీ విద్యార్థునుల విజయం

విశాలాంధ్ర-గంట్యాడ : ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలో సపక్త్రా 28వ జూనియర్ రాష్ట్రస్థాయి బాలబాలికల పోటీలలో గంట్యాడ కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న కుమ్మరి అశ్విని, గండిబోని పవిత్ర చలుమూరి రీతు సాయి పోటీల్లో పాల్గొన్నారు. ఈ ముగ్గురు విద్యార్థునులు సదరు పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నారు, మొత్తం 16 జిల్లాలు ఈ పోటీలలో పాల్గొన్నాయి పై ముగ్గురు విద్యార్థులను విజయనగరం జిల్లా తరవున అద్భుతమైన ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో మూడవ స్థానం కైవసం చేసుకున్నారు. మరియు ఈనెల 29వ తేదీ నుండి ఫిబ్రవరి రెండు వరకు నంద్యాలలోని రామకృష్ణారెడ్డి పీజీ కళాశాలలో 28వ జాతీయస్థాయి సపక్త క్రా పోటీలలో పాల్గొనుటకు జాతీయ అర్హత సాధించింది పై విద్యార్థుల ప్రతిభకు మెచ్చుకొని మండల విద్యా విస్తరణాధికారి బంటు విజయ కుమారి మరియు పాఠశాల ప్రిన్సిపాల్ అల్లు జ్యోతి సి ఈ టి భవాని ప్రశంసించారు. వీరు ప్రతిభను గుర్తించి నర్వ గ్రామంలో పనిచేయుచున్న ఉపాధ్యాయురాలు బర్ల కొండమ్మ 3 వేల రూపాయలు నగదును బహుమతిగా ఇవ్వడం జరిగింది పాఠశాల యాజమాన్యం ఈ కార్యక్రమంలో పాల్గొని జాతీయ స్థాయిలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

జిల్లాలో అదనంగా ధాన్యం కొనుగోలు చేయండి : భీశెట్టి బాబ్జి

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : విజయనగరం జిల్లాలో ప్రభుత్వం అనుకున్న కొనుగోలు షెడ్యూల్ కి మించి మరో 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకి తగిన చర్యలు వెంటనే తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్ ని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి కోరారు. బుధవారం జేసీ ని కలిసి వినతిపత్రం అందచేసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ 2024-25 సంవత్సరం కి గాను జిల్లా లో 483 ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నేటివరకు 63,916 మంది రైతులు నుండి 2,90,330 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి సుమారు 667 కోట్ల రూపాయలు చెల్లింపులు చేసారని, జిల్లాలో ఇంకా ధాన్యం కొనుగోలు పెంచాలని రైతులు కోరుకుంటున్నారని అధికారులు, ఎమ్మెల్యేలు, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రభుత్వం తో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని, లోక్ సత్తాపార్టీ నుండి కొన్ని ప్రాంతాల్లో పర్యటించి ధాన్యం రైతుల సమస్యల అడిగి తెలుసుకున్నామని భీశెట్టి అన్నారు. ప్రభుత్వం వెనువెంటనే పేమెంట్ వేసిందని రైతు ఆనందపడుతూనే కొంతమంది మిల్లర్ల అరచకాన్ని ఆపడంలో అధికారులు విఫలమయ్యారని రైతులు ఆరోపించారని,కొన్ని చోట్ల 40 కేజీల బస్తాకు 41 కేజీలు తీసుకున్నారని,80 గ్రాముల సంచికి అదనంగా 2 కేజీలు తీసుకున్నారని చాలా చోట్ల ఆర్బీకె సిబ్బంది మిల్లర్ల కు సహకరించి రైతులకు అన్యాయం చేశారని రైతులు ఆరోపించారని భీశెట్టి అన్నారు, మిల్లర్లను కంట్రొల్ చేసే వ్యవస్థ లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని,రైతులకు నష్టం జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని భీశెట్టి కోరారు.

ఘనంగా బంగారమ్మ తల్లి మహోత్సవం

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని వీలుపర్తి శివారు రాయుడుపేట గ్రామ ప్రజల ఆరాధ్య దేవత బంగారమ్మ తల్లి అమ్మవారి తీర్థ మహోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.తీర్థ మహోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామస్తులు ఉదయం నుంచి ధూప దీప నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే మధ్యాహ్నం 3గంటల నుండి నిర్వహించిన ఎడ్ల పరుగు పోటీలు హెరాహెరీగా సాగాయి.ఈ పోటీలో వల్లంపూడికి చెందిన శ్రీ సిద్ధి వినాయక ఎడ్ల బండి ప్రథమ స్థానంలో నిలవగా నిర్వాహకులు నగదు బహుమతిని అందజేశారు. అలాగే రెండవ స్థానంలో దేవరాపల్లి 3వ స్థానంలో దేవరాపల్లి గ్రామానికి చెందిన బండ్లు దక్కించుకోగా వీరికి నగదు బహుమతులు అందజేశారు.తీర్థం మహోత్సవాన్ని పురస్కరించుకొని ఏ విధమైన ప్రమాదాలు జరగకుండా వల్లంపూడి ఎస్సై బి.దేవి బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సేనాపతి లీల అప్పారావు, పెద్దలు గోకాడ నాగభూషణం బెహరా నాగేశ్వరరావు తదితరులు ఆధ్వర్యంలో నిర్వహించారు.

మహా సామ్రాజ్య పట్టాభిషేకం మహోత్సవం

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: పట్టణంలోని రింగ్ రోడ్ శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం లో బుధవారం రంగనాథమండపం లో అయోధ్య లో బాలరాముడి విగ్రహ ప్రతిష్ట జరిగి ఏడాది పూర్తి కావడం, విజయనగరం లో శ్రీ శ్రీనివాస సేవా సంఘం ఆధ్వర్యంలో మహా సామ్రాజ్యం పట్టాభిషేక మహోత్సవాలకు అంకురార్పణ జరిగి ఏడాది దాటి మొదటి వార్షికోత్సవం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమాన్ని సేవా సంఘం అధ్యక్షుడు పిల్లా విజయకుమార్, ఆధ్యాత్మిక ప్రవచకులు శ్రీమాన్ ఎస్‌టివి రాధాకృష్ణ మతాచార్యులు జ్యోతి వెలిగించి ప్రారంభించారు.అనంతరం సేవా సంఘం అధ్యక్షుడు విజయ్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలు రామాయణం లోని అంశాల పట్ల అవగాహన పెంచుకుని సత్రవర్తన కలిగి దేశాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో శ్రీమాన్ రాధాక్రుష్ణమాచార్యులు, తల్లాప్రగడ అరుణ, డివివి క్రుష్ణంరాజు, ఉపాధ్యక్షుడు ఎం.శివరామక్రుష్ణ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు రామాయణం లోని మూడు ఘట్టాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలకు 600మందిహాజరుకాగా విజేతలకు బహుమతులు అందజేశారు.సభకు ముందు ఆధ్యాత్మిక ప్రసంగికులు వర్మ నిర్వహణలో500మంది పాఠశాలలో విద్యార్థులు భక్తులతో కలసి రామాయణ అష్టకం పఠనం చేసారు. నర్తనశాల నిర్వాహకులు డా.భేరి రాధికా రాణి బృందంచే సీతా కళ్యాణంన్రుత్యరూపకం, లవకుశ చిత్రంలోనిపాటకు అభినయంతో విద్యార్థులు ఆహుతులను అలరించారు.

నేడు సర్పంచులు, ఎంపీటీసీల సమావేశం

మండల పార్టీ అధ్యక్షులు ఎం. జగ్గుబాబు

విశాలాంధ్ర-వేపాడ: వేపాడ మండల సర్పంచ్‌లు,ఎంపీటీసీలు అత్య వసర సమావేశం సమావేశం గురువారం నిర్వహించడం జరుగు తుందని మండల పార్టీ అధ్యక్షుడు ముమ్ములూరి జగ్గిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం నిర్వహించబోయే ఈ అత్యవసర సమావేశం మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అధ్యక్షతన కొత్తవలస క్యాంపు కార్యాలయం ఉదయం 10:30 గంటలకి నిర్వహించడంజరుగుతుందని,కావున వేపాడ మండలంలో ఉన్న ఎంపీపీ, జడ్పీటీసీలతో పాటు సర్పంచ్‌లు,ఎంపీటీసీలు, హాజరుకావాలని ఆయన కోరారు.

25న టిటిడి ఆధ్వర్యంలో వెంకటేశ్వర భక్తి చైతన్య యాత్ర

ప్రోగ్రామింగ్ అధికారి జె శ్యాం సుందరం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ :ఈనెల 25న తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వెంకటేశ్వర భక్తి చైతన్య యాత్ర నిర్వహిస్తున్నట్లు టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రామింగ్ అధికారి జె శ్యాం సుందరం తెలిపారు. బుధవారం వీటికి సంబంధించిన కరపత్రాలను, ఫ్లెక్సీ బోర్డులను స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25న శ్రీ వెంకటేశ్వర భక్తి చైతన్య యాత్ర టిటిడి కళ్యాణ మండపం నుండి పైడితల్లి అమ్మవారి దేవాలయం వరకు నిర్వహిస్తున్నామన్నారు. ఈ యాత్ర కార్యక్రమంలో భజనలు,కోలాటాలు, తప్పుడు గుళ్ళు తదితర సాంప్రదాయ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కావున జిల్లా వ్యాప్తంగా ఉండే భక్తులంతా ఈ కార్యక్రమానికి విచ్చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో టీటీడీ కళ్యాణ మండపం అధినేత ఎన్ వెంకటపతి రాజు, అమ్మ నాన్న సేవా సంస్థ కార్యవర్గ సభ్యులు జి తిరుపతిరావు, పూర్వపు ధార్మిక సలహా మండలి ఉపాధ్యక్షులు బి గౌరీ నరసింహ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మండల విద్యాశాఖ అధికారి -1గా నాగభూషణం బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-వేపాడ : వేపాడ మండల విద్యాశాఖ అధికారి -1గా ఎన్. నాగభూషణం బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఇప్పటి వరకు ఇక్కడ విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు నిర్వహించిన జి. జగదీశ్వరరావు శృంగవరపుకోట ప్రభుత్వ హైస్కూలుకు బదిలీపై వెళ్లారు.ఈయన గరుగుబిల్లి మండలం నుండి బదిలీపై వచ్చారు.ఈ మేరకు మండలంలోని ఉపాధ్యాయ సంఘం నాయకులు యుటిఎఫ్ అధ్యక్షులు పిన్నింటి వెంకటరమణ,ప్రధాన కార్యదర్శి ఇమంది జగదీశ్వర్ రావు, ట్రెజరర్ పీ.చిరంజీవి, ఏపీటీఎఫ్ సంఘం నాయకులు గుమ్మడి నరసింహ మూర్తి,సిహెచ్ అర్జునరావులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

వివాదాల్లో వున్న దేవాలయ భూములు పరిరక్షించాలి

విశాలాంధ్ర-చీపురుపల్లి : సహజంగా మానవులకు సమస్యలు వస్తే దేవాలయాలకు వెళ్లి దేవుడికి బాధలు చెప్పుకుంటారు. కాలం మారింది పెద్దలు చెప్పినట్లు కలికాలం వచ్చినట్లు ప్రస్తుత పరిస్థితులు దర్శనమిస్తున్నాయి. దేవుళ్ళ ఆలయాలకు ఇప్పుడు రక్షణ లేకుండా పోయింది. ఆక్రమించుకుంటే మమ్మల్ని ఆపేది ఎవరంటూ దేవాలయ భూములను ఆస్తులను యదేచ్ఛగా ఏళ్ల తరబడి అనుభవిస్తున్న అక్రమార్కుల పైన సంబంధిత శాఖ అధికారులు గానీ పాలకులు గానీ కనీసం కన్నెత్తి చూడకపోవడం విశేషం. పైగా దేవుని ఆస్తులు ఆక్రమించుకున్న వారికి అటు అధికారులు, పాలకులు, ఆశీస్సులు కూడా తోడు కావడంతో కోట్లాది రూపాయల విలువ గల దేవాలయాల ఆస్తులు అక్రమార్కుల పాలవు తున్నాయంటూ పలువురు పాలకుల తీరును దుయ్యబడుతున్నారు. చీపురుపల్లి పట్టణం మధ్యగల సి ఉమా నీలకంఠేశ్వర స్వామి దేవస్థానమునకు సుమారు 66.89 ఎకరాల భూములను పూర్వికులు ఆలయ ధూప దీప నైవేద్యాల కోసం కేటాయించినట్లు రెవెన్యూ రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. వీటిలో సుమారు 62.23 ఎకరాల సాగుభూములు చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధిలోగల వంగపల్లి పేట గ్రామంలో రైతులు ఆధీనంలో ఉండిపోవడంతో ఏడాదికి కనీసం సిస్తులు రూపం కూడా వన్నులు వసూలు కాకపోవడంతో దేవాలయంనకు సంబంధించిన ఆదాయానికి భారీగా గండిపడినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. రైతుల ఆక్రమణలో గల నీలకంఠేశ్వర స్వామి దేవాలయ భూములు రికార్డులను తారుమారు చేసి క్రయవిక్రాయాలు కూడా ఇప్పటికే జరిగిపోయినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం ఆలయ పరిసర ప్రాంతంలో గల ఎకరా 50 సెంట్లు భూమిని కూడా అక్రమార్కులు లీజు పేరుతో ఆక్రమించుకొని అనుభవిస్తున్నట్లు పలువురు పడుతున్నారు. నీలకంఠేశ్వర స్వామి దేవాలయ భూములలో సుమారు 110 వాణిజ్య సముదాయాలు నిర్మాణం జరిపినప్పటికీ వాటి నుండి సకాలంలో అద్దెలు కూడా వసూలు కాకపోవడంతో దేవస్థానమునకు రావలసిన ఆదాయానికి గండి పడినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా దేవాలయ ప్రాంగణంలో సుమారు 40 సెంట్లు భూమి ఖాళీగా ఉండడంతో పలువురు ఆక్రమణదారులు ఆ ఖాళీ స్థలం పైన కన్నేయడంతో ఆ స్థలం కబ్జాకి గురికావలసి వస్తుందంటూ పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆలయ శాఖ అధికారులు హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ ఆలయం చుట్టూ వాణిజ్య సముదాయాలు నిర్వహిస్తున్న కొంతమంది ఇప్పటికే కొద్ది కొద్దిగా దేవస్థానం స్థలాన్ని ఆక్రమించుకొని వ్యాపారాలు నిర్వహించడం గన్నార్హం. అదేవిధంగా చీపురుపల్లిలో వెలసిన శ్రీ కనకమాలక్ష్మి అమ్మవారి ఆలయమునకు అనుబంధమైన దేవస్థానం భూములు కూడా ఆక్రమణకు గురికావడంతో అమ్మవారి ఆదాయానికి భారీగా గండిపడినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. పులివెందుల అగ్రహారం లోని రామలింగేశ్వర స్వామి ఆలయం పరిధిలో గల దేవస్థానం భూములు కూడా సుమారు 3009 ఎకరాలు ఆక్రమణకు గురి కావడంతో దేవుడికే శఠకోపం పెడుతున్నారు. అంటూ పలువురు పాలకుల తీరును దియబడుతున్నారు. జి అగ్రహారం పరిధిలో పట్టాభిరామ ఆలయమునకు సంబంధించి 34.73 ఎకరాల భూములను గతంలో రైతులకు లీజులు ఇచ్చి సంబంధిత శాఖ అధికారులు శిస్తుల రూపంలో వసూలు చేసేవారు, ప్రస్తుతం ఆ విధానం కూడా కొనసాగించకపోవడంతో ఆలయానికి సంబంధించిన ఆదాయానికి పూర్తిగా గండి పడినట్లు తెలుస్తుంది. చీపురుపల్లి ప్రాంతంలో గల దేవాలయ భూములకు సంబంధించి గడిచిన రెవెన్యూ సదస్సులలో పలువురు ఫిర్యాదులు కూడా చేసి ఉన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పాలకులు అన్యక్రాంతమైన దేవాలయాల ఆస్తులు పైన దృష్టి సారించి దేవుళ్ళ భూములకు రక్షణ కల్పించడంతోపాటు ఆక్రమార్కుల పైన చర్యలు చేపట్టాలని పలువురు సూచిస్తున్నారు.

డాక్టర్ రాజేష్ పరామర్శ

విశాలాంధ్ర-రాజాం : రాజాం మున్సిపాలిటీ పరిధి డోలపేట నివాసం ఉంటున్న గోకవలస చిన్నం నాయుడు ను వైకాపా ఇన్చార్జ్ డా. తలే రాజేష్, టౌన్ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు, నాయకులు కెంబూరు నారాయణరావు, పాలవలస గోపి, డా. బి. నరేంద్ర, పాలవలస రాంబాబు, పొట్నూరు ప్రసాద్, వంజరాపు లోకేష్, వి.రామినాయుడు, ఒమ్మి భాస్కరరావు, తదితరులు పరామర్శించారు. చిన్నంనాయుడు కుమారుడు గణేష్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయన ఆరోగ్యం గూర్చి తెలుసుకున్న వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

కనకదుర్గమ్మ జాతర తేదీలు ఖరారు

విశాలాంధ్ర-భోగాపురం : భోగాపురం గ్రామంలో వేంచేసి యున్న గ్రామ దేవత కనకదుర్గ అమ్మ వారి 61వ పండగ ఉత్సవాలు 2025 మార్చి 10, 11, 12 తేదీలులో నిర్వహించనున్నట్లు అలాగే మార్చి9 ఆదివారం ఎల్లమ్మ జాతర నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త కందుల రఘుబాబు శనివారం గ్రామ పెద్దలు, ప్రజలు తో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలియజేయారు. అలాగే పండగ మూడు రోజులు నిర్వహించే పలు సాంస్కృతిక కార్యక్రమాల నిర్ణయం, పండగ నిర్వహణ, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు గురించి గ్రామస్తులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

పోలిపల్లి అమ్మవారి హుండీ ఆదాయం రూ.1.57 లక్షలు

విశాలాంధ్ర-రాజాం: స్థానిక బొబ్బిలి రోడ్డులోని శ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి దేవాలయంలో బుధవారం హుండీ లెక్కింపు జరిగింది. ఈవో బి.వి.మాధవరావు ఆధ్వర్యంలో జరిగిన హుండీల లెక్కింపునకు పర్యవేక్షణాధికారిగా శ్రీ నవదుర్గ అమ్మవారి ఆలయం ఈ.వో పొన్నాడ.శ్యామలరావు హాజరయ్యారు. 62 రోజులకు హుండీ ఆదాయం రూ.1,57,097 వచ్చిందని ఈవో వెల్లడించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త వాకచర్ల దుర్గా ప్రసాద్, అర్చకులు వేమకోటి సూర్యనారాయణ శర్మ, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సైకాలజిస్ట్ డా. ఎన్‌వీఎస్ సూర్యనారాయణ కు ఇన్స్పా లీడర్‌షిప్ అవార్డు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ప్రముఖ మానసిక నిపుణుడు, విద్యావేత్త,మోటివేషనల్ స్పీకర్ డా. ఎన్.వి.స్.సూర్యనారాయణ కు సైకాలజీ రంగంలో చేసిన విస్తృత సేవలకు, వేలాది విద్యార్థులను వారి లక్ష్య సాధించేందుకు ప్రేరణ ఇచ్చినందుకు ఇండియన్ స్కూల్ సైకాలజీ అసోసియేషన్ (ఇన్స్పా) లీడర్‌షిప్ అవార్డు కి ఎంపిక చేసింది. ఈమేరకు ఇండియన్ స్కూల్ సైకాలజీ అసోసియేషన్ ఇన్స్పా జాతీయ అధ్యక్షుడు, పుదుచ్చేరి విశ్వవిద్యాలయం యు జి సి -ఎం ఎం టి టి సి డైరెక్టర్ ప్రొ. పంచ్ రామలింగం ప్రకటించారు.ఈ అవార్డు ను "హిప్నోసిస్ ఎక్రాస్ లైఫ్ స్పాన్ : ప్రమోషన్, ప్రివెన్షన్ అండ్ ఇంటర్వెన్షన్" అనే సంశయం పై ఈ నెల 24-25 తేదీలలో పుదుచ్చేరి విశ్వవిద్యాలయం, పుదుచ్చేరి జరిగే 'రెండవ ఏవోహెచ్ ఇన్స్పా అంతర్జాతీయ సదస్సు' ప్రారంభ సమావేశంలో పాండిచేరి ప్రజా సమాచార , ప్రసార శాఖ రాష్ట్ర మంత్రి డా. ఎల్. మురుగన్ చేతుల మీదుగా డా. సూర్యనారాయణ కి ఇవ్వనున్నారని ఆయన తెలిపారు. సైకాలజీ రంగం లో ఎంతో జాతీయ స్తాయిలో ఇచ్చే పర్యటిస్తాత్మకమైన ఈ లీడర్షిప్ అవార్డు తనకు లభించినందుకు ఎంతో గర్వంగా ఉందని తాను 25 సంవత్సరాలుగా సైకాలజీ రంగం లో చేస్తున్న సేవలును గుర్తించి ఈ అవార్డు తనకు లభించిందని, ఈ అవార్డు తనపై మరింత భాద్యత ను పెంచిందని తెలిపారు. డా.సూర్యనారాయణ కు అవార్డు వచ్చినందుకు సీటీయూ వైస్ చాన్సలర్ ప్రొ.తేజస్వి కట్టిమని, రిజిస్ట్రార్ ప్రొ.తంత్రవాహి శ్రీనివాసన్, కంట్రోలర్ ఆఫ్ ఎక్సామినేషన్ ప్రో.ఎస్.బి.కివాడే, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ పూర్వ కులపతులు ప్రొ. ముర్రు ముత్యాలనాయుడు, ప్రొ. మొక్క జగన్నాధ రావు, ఆచార్య నాగార్జునా విశ్వవిద్యాలయ పూర్వ వీసీ ప్రొ. రాజేంద్ర ప్రసాద్ తదితరులు అభినందించారు.

పశు ఆరోగ్య వైద్య చికిత్సలకు స్పందన

విశాలాంధ్ర-గంట్యాడ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి మండలంలో పెదవేమలి రేగుబల్లి గ్రామాలలో పశు ఆరోగ్య వైద్యశిబిరాలను విజయవంతంగా నిర్వహించడమైనదని మరియు విశేష స్పందన లభించిందని సహాయ సంచాలకులు రెడ్డి కృష్ణ శబరిమల సందర్శిస్తూ అన్నారు అవసరమైన పాడి రైతులు గేదెలు ఆవులకు తగిన వైద్యం చేయించుకుని సంతోషాన్ని వ్యక్తం చేశారు. గొర్రెలు మేకలు లేక దూడలకు నత్తలు నివారణ చేయటం వలన అవి ఆరోగ్యంగా ఉండటం జరుగుతుందన్నారు రాత్రి వేళలో కోళ్లకు వ్యాధి నివారణ టీకాలు వేయటం వలన నష్ట నివారణ చేయవచ్చని కూడా సంచాలకులు అన్నారు.

రాజాం అభివృద్ధిలో భాగస్వాములు కండి: కమిషనర్ రామప్పలనాయుడు

కాంట్రాక్టర్లతో మున్సిపల్ కమీషనర్ ముందస్తు సమావేశం

విశాలాంధ్ర-రాజాం: టెండరు దక్కించుకున్న కాంట్రాక్టర్ నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని రాజాం మున్సివల్ కమీషనర్ జె.రామప్పలనాయుడు స్పష్టం చేసారు. రాజాం మున్సిపాలిటీలో దాదాపుగా 4 కోట్ల రూపాయలతో చేపట్టనున్న 67 పనులకు సంబంధించి బుధవారం ముందస్తుగా కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. టెండరు దక్కించుకున్న కాంట్రాక్టరు వెంటనే పని ప్రారంభించి, పూర్తి చేయాలి.జాప్యం చేస్తే, మాత్రం చర్యలు తప్పవని స్పష్టం చేసారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో ప్రజల అవసరాలు తీర్చేందుకు సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణం చేపట్టేలా టెండర్లు పిలుస్తున్నామని చెప్పారు. అందుకు పనులు చేయడంలో కాంట్రాక్టర్లు అలసత్వం వహించదాన్ని మాత్రం ఉపేక్షించమన్నారు. అందుకు ముందుగానే కాంట్రాక్టర్లు అన్ని విషయాలు పరిశీలించుకుని, టెండరుకు వెళ్లాలని సూచించారు. టెండరు దక్కించుకున్న తరువాత కుంటిసాకులు చెపితే, మాత్రం అంగీకరించేది లేదని స్పష్టం చేసారు. శక్తికి మించి టెండర్లు వేయడం, ప్రభుత్వ నిబంధనలకు మించి తగ్గింపునకు టెండర్లు వేయడం వంటివి చేయరాదన్నారు. పని చేయగలమని అనుకుంటేనే ముందుకెళ్లండి.అంతేకాని, అతికి వెళ్లి, పనులు చేయకుండా జాప్యం చేస్తే, దాని ప్రభావం మున్సిపాలిటీ అభివృద్ధి పై పడుతుందన్నారు.ప్రజలకు తాము జవాబిచ్చుకోవాల్సి వస్తుందన్నారు. అందుకు,అన్ని విషయాలు పరిగణనలోకి తీసుకుని, టెండరులో పాల్గొనాలని కోరారు.అలాగే, వర్క్ చేసిన కాంట్రాక్టర్ కు కూడా మున్సిపాలిటీ నుంచి ఎటువంటి ఇబ్బందులు, సమస్యలు రాకుండా తాను చూసుకుంటానని కమీషనర్ భరోసా ఇచ్చారు.పని పూర్తయిన వెంటనే ఎంబుక్ రికార్డింగ్ తదుపరి ప్రోసెస్ పనులన్నీ సకాలంలో పూర్తి చేస్తామన్నారు. బిల్లుల చెల్లింపుల్లో జాప్యం జరగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. కావున, కాంట్రాక్టర్లు టెండరు ప్రక్రియలో పాల్గొని, పనులు సకాలంలో పూర్తి చేసి రాజాం అభివృద్ధిలో



భాగస్వాములవ్వాలని ఆయన విజ్ఞప్తి చేసారు. సమావేశంలో ఏఈ రామ్ వెంకట్ రాజ్,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

ఏబీ వెంకటేశ్వరరావు వ్యాఖ్యలు కుల అహంకారానికి నిదర్శనం

- కుల అహంకారంతో ప్రవర్తిస్తే ఇతర కులాల తిరగబడతారు

- జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయనగరం: తప్పు చేసి ఏసీబీ కేసు ఎదుర్కొన్న రిటైర్డ్ ఐపీఎస్ ఏబీ వెంకటేశ్వరరావు కుల అహం కారంతో ప్రవర్తిస్తే గనుక మిగతా కులాలు తిరగబడతాయని వైఎస్ఆర్ కాంగ్రెస్ విజయనగరం జిల్లా పార్టీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్మన్, భీమిలి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి - మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను) ఒక ప్రకటనలో తెలిపారు. గత వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వాన్ని,మాజీ సీఎం వైయస్ జగన్‌ను ఉద్దేశించి ఏబీ వెంకటేశ్వరరావు చేసిన వ్యాఖ్యలు కుల అహంకారానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. ఏబీవీ 'కమ్మ' వ్యాఖ్యలపై చిన్న శ్రీను మీడియాతో మాట్లాడారు.

కమ్మ కులానికి ఆపాదించడం ఏంటి?

ఏబీ వెంకటేశ్వరరావు అహంకారంతో తలతిక్కగా ప్రవర్తిస్తున్నారని చిన్న శ్రీను ఫైర్ అయ్యారు.కుల అహంకారంతో ప్రవర్తిస్తే మిగతా కులాలు తిరగబడతాయి అని తెలుసుకోవాలి. ఏబీ వెంకటేశ్వరరావు తప్పు చేసి ఏసీబీ కేసు ఎదుర్కొన్నాడు. దానికి కమ్మ కులం మొత్తానికి అపాదించడం ఏంటని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఏబీ వెంకటేశ్వరరావు భాష అభ్యంతకరంగా ఉంది. కమ్మ అధికారులు అందరూ వైయస్ జగన్ ప్రభుత్వంలో కీలక పోస్టింగులు చేపట్టారు.

ఇద్దరూ కులాలకు అతీతంగా పాలన

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిలు ఏనాడూ కులం కోసం పని చేయలేదని చిన్న శ్రీను పేర్కొన్నారు. ఆ ఇద్దరూ కులాలకు అతీతంగా పాలన చేశారని గుర్తు చేశారు. చంద్రబాబు, లోకేష్‌లు ఎందుకు ఏబీ వెంకటేశ్వరరావు పై చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. కమ్మ కులం ఓట్లేస్తేనే టీడీపీ గెలిచిందా?. ఏబీవీ వ్యాఖ్యలపై పవన్ కల్యాణ్ స్పందించరేమని,ఆయన కూడా కమ్మకులానికి మద్దతిస్తున్నట్టుగా ప్రజలు భావించాల్సి ఉంటుందని మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) అన్నారు.